



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 12-11-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 47 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ఆ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

### ఏపీలో భారీ వర్షాలపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: తడ, సూళ్లూరుపేట సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఏపీలోని వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు చేరుకున్నాయని, కర్నూలులో మరో రెండు బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మంగళగిరిలో కూడా అదనపు బృందాలు సిద్ధం చేశామని చెప్పారు. పరిస్థితులను బట్టి వారి సేవలను వినియోగించుకోవచ్చని సీఎం అన్నారు.

"అవసరమైన చోట సహాయ శిబిరాలు తెరవండి. సహాయ శిబిరాల్లో ఉంచిన వారిని బాగా చూసుకోండి. వారికి మంచి ఆహారం అందించండి. బాధితులకు వేయి రూపాయల చొప్పున వారికి అందించండి. బాధితులను ఆదుకునేందుకు అన్నిరకాలుగా చర్యలు తీసుకోండి. ఏం కావాలన్నా.. వెంటనే అడగండి. బాధితులకోసం ఒక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచండి. వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోండి. లైన్ డిపార్ట్‌మెంట్లను సిద్ధంచేయండి. ఎస్‌ఓపీల ప్రకారం అన్నిరకాల చర్యలను తీసుకోండి. ముంపు ప్రాంతాలనుంచి ప్రజలను తరలించేలా చర్యలు తీసుకోండి. అవసరమైన మందులను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని" సీఎం సూచించారు.

"పీహెచ్‌సీల్లో, ఏరియా ఆస్పత్రుల్లో, జిల్లా ఆస్పత్రుల్లో అన్నిరకాల మందులను ఉండేలా చర్యలు తీసుకోండి. వర్షాల అనంతరం కూడా పారిశుద్ధ్యం విషయంలో చర్యలు తీసుకోండి. అత్యవసర సేవలకు అంతరాయం రాకుండా జనరేటర్లను కూడా చర్యలు తీసుకోండి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే.. వెంటనే వాటిని ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా విద్యుత్‌శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలి. తాగునీటిప్యాకెట్లను బాధిత ప్రాంతాల్లో పంపిణీ చేయండి. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్లు, చెరువులు, నీటి పారుదల సదుపాయాల పట్ల అప్రమత్తంగా ఉండండి. గండ్లు పడకుండా చర్యలు తీసుకోండి. ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాలను,

తరువాయి 2లో..

## మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు సీఎం జగన్ నివాళి

అమరావతి: స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (నవంబర్ 11) సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తన క్యాంప్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ఎస్‌బి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ మహమ్మద్ కరీమున్నిసా, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్ పాల్గొన్నారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్

### జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున



విశాఖపట్నం : మౌలానా అబ్దుల్ కలాం అజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమర యోధులు, బహుభాషా పండితుడు, కవి అని జిల్లా కలెక్టరు డా. ఏ. మల్లి ఖార్జున పేర్కొన్నారు. ఆజాద్ 133 జన్మదిన సందర్భంగా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అజాద్ చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చేసి అంజలి ఘటించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ వారి జన్మదినాన్ని మైనారిటీ సంక్షేమ దినం, జాతీయ విద్యా దినంగా జరుపుకొంటున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం రావడంలో వీరి కృషి మరువలేనిదన్నారు. విద్యా రంగం లో, పరిశోధనా రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేసారని ఆయనను మనం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాయంట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాలరెడ్డి, అరుణ్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఎస్.డి.సి. రంగయ్య, ఆర్డీవో కె.పెంచలకిషోర్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్ష బీభత్సం





చిత్తూరు : ఈశాన్య రుతుపవనాలకు తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. ముఖ్యంగా తమిళనాడు సరిహద్దుల్లోని ప్రాంతాల్లో వర్ష బీభత్సం ఎక్కువగా ఉంది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం జగన్.. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం, కడప జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా తిరుమలలో పాపవినాశనం, శ్రీవారి పాదల దారిని తితిదే మూసివేసింది. పలు చోట్ల వృక్షాలు నేలకూలి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**నెల్లూరు నగరం జలమయం...**

భారీ వర్షాలకు నెల్లూరు నగరం జలమయమైంది. ప్రధాన రహదారులపై వర్షం నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు ఆటంకమేర్పడుతోంది. బుజబుజ నెల్లూరు, తల్పగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాలు నీటమునిగాయి. రోడ్లపై భారీగా వరదనీరు చేరడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. గాలుల వేగం పెరగడంతో చలితీవ్రత ఎక్కువైంది. గంట గంటకూ గాలుల తీవ్రత పెరగడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. దీంతో నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. జిల్లాలోని 12 మండలాల్లో దాదాపు 3,219 ఎకరాల్లో వరి పంట నీటమునిగిందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అచనా వేశారు. తడ, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, నాయుడు పేట ప్రాంతాల్లో ఉద్యాన పంటలు భారీగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.


**కడపలో మోస్తరు నుంచి భారీ వర్షం..**

అల్పపీడనం ప్రభావంతో ఇవాళ ఉదయం నుంచి కడపలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తుండడంతో కడప జిల్లా పోలీసు అధికారులు,

తరువాయి 2లో..

## కేసీఆర్ ఆరోపణలు పెద్ద డ్రామా

### - కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్



న్యూఢిల్లీ: కృష్ణా జలాలపై ప్రత్యేక ట్రైబ్యూనల్ ఏర్పాటులో జాప్యానికి తెలంగాణ ప్రభుత్వమే కారణమని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్ అన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల విషయంలో ఇటీవల కేసీఆర్ చేసిన ఆరోపణలు పెద్ద డ్రామా అని మండిపడ్డారు. రెండు రాష్ట్రాలను సంప్రదించిన తరువాతే కేఆర్‌ఎంజీ, జీఆర్‌ఎంబీలను

తరువాయి 2లో..






## ఏయూతో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ ఎంఓయూ

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో లాజిస్టిక్స్ స్కిల్స్ కౌన్సిల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, లాజిస్టిక్స్ స్కిల్స్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ ఇనీషియేటివ్స్ హెడ్ ఆచార్య ఎస్.గణేషన్‌లు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ సౌజన్యంతో బిబిఏ లాజిస్టిక్స్, మేరిటైం లాజిస్టిక్స్ కోర్సులను నిర్వహించనున్నారు. ఉపాధి నైపుణ్యాలను అందిస్తూ, విద్యాభ్యాసం పూర్తయ్యే నాటికి విద్యార్థులు ఉపాదిని సాధించే దిశగా ఈ కోర్సులు ఉంటాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. విద్యార్థి దశలో ఇంటర్న్‌షిప్‌లో భాగం కావడం వలన ప్రత్యక్ష అనుభవాన్ని పొందడం, కోర్సు పూర్తి చేసే సమయానికి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని, నేరుగా తన నైపుణ్యాలను, సామర్థ్యాలతో సేవలు అందించే దిశగా విద్యార్థిని తీర్చిదిద్దడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ అకడమిక్ లింకేజ్ హెడ్ ఆచార్య గాయిత్రి హరీష్, ఏయూ సిడిఎస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్, డిసిఎంఎస్ బిఓఎస్ చైర్మన్ ఆచార్య పి.విశ్వనాథం, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్య సారాబంది, ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ అభ్యర్థి మునంపాక నాగవేణి గెలుపు తథ్యం



ములగాడ : జీవీఎంసీ 61 వ వార్డులో ఈనెల 15వ తేదీన జరిగే ఉప ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మునం పాక నాగవేణి గెలుపు తథ్యమని జనసేన పార్టీ నాయకులు మొజ్జాడ చంద్రమౌళి పేర్కొన్నారు. గురువారం వార్డులో పలు ప్రాంతాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అభ్యర్థి నాగవేణి తో కలిసి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుసుకొని అభ్యర్థి గెలుపుకు మద్దతు కోరారు. ఈనెల 15వ తేదీన జరుగు పోలింగ్లో గ్లాస్ గుర్తుకు ఓటేసి నాగవేణి కి అత్యంత మెజార్టీ చేకూర్చాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో వైకాపా పాలన అరాచకత్వాన్ని తలపిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమం లో ముందుకు పోవాలంటే జనసేన నాయకత్వంలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవినీతి రహిత పాలన జనసేన పార్టీ తోనే సాధ్యం అన్నారు. ప్రస్తుత పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని, తప్పక జనసేన పార్టీ అభ్యర్థి నాగవేణి గెలుపు తథ్యమని అన్నారు. అభ్యర్థి నాగవేణి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డును అన్నివిధాలా అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. గ్లాస్ గుర్తుకు ఓటేసి తనను కార్పొరేటర్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా నాయకురాలు లంకల మురళి దేవి, జనసేన పార్టీ నాయకులు సత్యాల ఆనంద్ జనసైనికులు, జనసేన వీరనారీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు."

# ఆర్టీసీ కాలనీ లో షిరిడి సాయిబాబా ఆలయ ఎనిమిదో వార్షికోత్సవం



మధురవాడ : మహా విశాఖ 7 వార్డు పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో గల షిరిడి సాయి బాబా ఆలయ 8వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఐశ్వర్య డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత విజయ్ శంకర్ మరియు 7 వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు లక్ష్మి పరమేశ్వరి దంపతులు షిరిడి షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజులపాటు ఐదు పుణ్యనదుల నుండి తీసుకువచ్చిన జలాలతో 108 కలసాలతో పూజలు నిర్వహించి ఆ జలాలతో షిరిడి సాయిబాబా విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో పోతిన శ్రీనివాసరావు, కరణం రామారావు మాట్లాడుతూ మండపం నిర్మాణానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలుతో పాటు అచ్చమాంబ కన్స్ట్రక్షన్స్ అధినేత అల్లాడ వెంకట్రావు ఈ కార్యక్రమానికి ఇతోధికంగా సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు తిరుపతి రాజు, అధ్యక్షులు బి మహేశ్వర రావు కార్యదర్శి ఎస్ ఎస్ ఎస్ నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణ రావు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థి గెలుపు కోసం కోమటి శ్రీనివాసరావు ప్రచారం



గాజువాక : జీవీఎంసీ 61 వ వార్డు లో జరగనున్న ఉప ఎన్నికల ప్రచారంలో వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సుధ గెలుపుకు 87 వ వార్డు వైకాపా ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు గురువారం ఇంటింట ప్రచారం చేపట్టారు. వార్డ్ లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. వార్డ్ వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ నెల 15వ తేదీన జరుగనున్న పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి కొణతాల సుధను గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి సంక్షేమం వైకాపా తోనే సాధ్యమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో వై కా పా అభ్యర్థిగా పోటీలో నిలిచిన కొణతాల వసుధ గెలుపు తథ్యమని అన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు వైకాపాదే

### - గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక : రాష్ట్రంలో జరిగే ఎన్నిక ఏదైనా గెలుపు వైకాపానే వరిస్తుందని అన్నారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన జీవీఎంసీ 61 వ వార్డు ఉప ఎన్నికల ప్రచారంలో వార్డు వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సుధకు మద్దతుగా వార్డు లోని పలు ప్రాంతాల్లో నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పారదర్శక పాలన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుంది వైకాపా ప్రభుత్వమే అని అన్నారు. నవరత్నాల పథకాలతో ప్రజల సంక్షేమ బాట పట్టారని అన్నారు. ప్రజలు వైకాపా వైపే ఉన్నారని వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా వైకాపా తరపున బరిలో ఉన్న కొణతాల సుధకు విజయం చేకూరుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 15న జరుగు పోలింగ్లో వార్డు ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కొణతాల సుధకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ వైకాపా నాయకులు కన్నబాబు, డిపో సత్యనారాయణ, కలిదిండి బద్రి, నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ అభివృద్ధికి పాటు పడతా... ప్రజలకు అందుబాటులో ఉంటా




ములగాడ : జీవీఎంసీ 61 వ వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వార్డ్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని జీవీఎంసీ 61 వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి కొణతాల సుధ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ 61 వ వార్డు కార్పొరేషన్ ఉపఎన్నికలలో భాగంగా గురువారం ఐ ఎన్ టి సి నాయకులు భోగవిల్లి నాగభూషణం ఆధ్వర్యంలో కొణతాల సుధ గెలుపు కు మద్దతుగా 61 వ వార్డు పరిధిలో గల నగరాల వీధి, పల్లె వీధి సాలి వీధి తెలకల వీధి తదితర ప్రాంతాల్లోఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైకాపా అభ్యర్థి కొణతాల సుధ మాట్లాడుతూ తన తల్లి కార్పొరేటర్, దివంగత నేత దాడి సూర్యకుమారిని ఆదరించినట్లే తనను ఆదరించాలని కోరారు. ఈనెల 15వ తేదీన జరుగు పోలింగ్ కార్యక్రమంలో ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీ చేకూర్చాలని అభ్యర్థించారు. వార్డు ప్రజలు సేవచేసే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ నాయకులు భోగ విల్లి నాగభూషణం,సీనియర్ నాయకులు డిపో సత్యనారాయణ, కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు ,మజ్జి కైలాస్ ,బి కరుణాకర్ బి.రమేష్ బి. నాని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## రహదారి భద్రతపై అవగాహన తరగతులు - పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు



మధురవాడ : రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు రహదారి భద్రత నియమాలపై అవగాహన, ఆచరణ అవసరమని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని పీఎంపాలెం ట్రాఫిక్ ఎస్ఐ మురళి కృష్ణ తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పీఎంపాలెం ట్రాఫిక్ సిఐ విజయ్ కుమార్ పర్యేవేక్షణలో రహదారి భద్రతపై గురువారం మహా విశాఖ 6 వార్డ్ పరిధి సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరు అవగాహన చేసుకొని విధిగా హెల్మెట్ ధరించాలని, అతి వేగం నియంత్రించుకోవాలని అలాగే చరవాణి వాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతపై అవగాహన కలిగుండాలనే ఈ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయాలు విద్యార్థులు తదితరులు పాల్గున్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

వర్షాలను అంచనా వేసుకుంటూ.. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నీటిని విడుదల చేయండి. ఇదే సమయంలో తీసుకోవాల్సిన అన్ని చర్యలూ తీసుకోవాలని'' సీఎం పేర్కొన్నారు.

"రోడ్లు ఇతరత్రా మౌలిక సదుపాయాలకు ఎక్కడ నష్టం వాటిల్లినా వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని.. తీవ్ర ప్రభావిత మండలాల్లో అగ్నిమాపక కేంద్రాలను, సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఫోన్‌కాల్‌కు తాము అందుబాటులో ఉంటామని.. ఇంకా ఏం కావాలన్నా వెంటనే తెలియజేయాలని'' సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

## చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్ష బీభత్సం

అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. కడప నగరంలో ప్రవహిస్తున్న బుగ్గవంకకు ఇరువైపులా ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో వాగులు, వంకలు ఉన్నచోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాగులు, వంకలు ప్రవహించే చోట ఆర్టీసీ బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అత్యుత్సాహం చూపి వాగులు, వంకల్లోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.

**ప్రకాశం జిల్లాలో మహా పాదయాత్రకు ఆటంకం..**

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడులో కురిసిన వర్షం అమరావతి మహాపాదయాత్ర నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేసింది. నాగులుప్పలపాడులో బసచేసిన రైతుల శిబిరంలో టెంట్లు వర్షానికి తడిసిపోయాయి. భారీ వర్షానికి జిల్లాలోని పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.

**తిరుమలలో నేలకూలిన వృక్షాలు..**

భారీ వర్షాల కారణంగా తిరుమలలో పాపవినాశనం, శ్రీవారి పాదల దారిని తితిదే మూసివేసింది. వేకువజాము నుంచి భారీ గాలులతో కూడిన వర్షం పడుతుండటంతో చెట్లు నేలకూలుతున్నాయి. తిరుమలలోని పలు ప్రాంతాలతో పాటు పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గంలో పదుల సంఖ్యలో చెట్లు నేలకొరిగాయి. దీంతో ముందు జాగ్రత్తగా ఈరెండు సందర్శనీయ ప్రాంతాలకు భక్తుల అనుమతిని నిలిపివేశారు. కూలిన వృక్షాలను తొలగించేందుకు అటవీ విభాగం సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. రెండో కనుమదారిలో రోడ్డుకు అడ్డంగా చెట్టు పడిపోవడంతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భక్తులందరూ కలిసి చెట్టును పక్కకు లాగడంతో వాహనాలు ముందుకు సాగాయి. అలిపిరి నడక మార్గంలోని గాలిగోపురం వద్ద భారీ వృక్షం దుకాణాలపై పడింది. చెట్లు పడే పరిస్థితిని గమనించిన దుకాణదారులు పక్కకు వెళ్లిపోవడంతో ప్రమాదం తప్పింది. భారీగా వీస్తున్న గాలులకు పలు దుకాణాల పైకప్పులు ఎగిరిపోయాయి.

**ఉప్పొంగి ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది..**

చిత్తూరు జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు గంగాధర నెల్లూరు, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతిలోని లక్ష్మీపురం కూడలిలో వర్షపునీరు భారీగా చేరింది. ఫలితంగా అన్నమయ్య కూడలి, ఎమ్మార్‌పల్లి ప్రాంతాలకు చేరుకోవాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రగిరి మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి, మామిడిమానుగడ్డ, కొటాల, పులిత్తివారిపల్లెలో రోడ్లు కోతకు గురయ్యాయి. దీంతో పలు గ్రామాలకు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. స్వర్ణముఖి నదికి పెద్ద ఎత్తున వరద ప్రవాహం పెరగడంతో ఏర్పేడు మండలంలోని సదాశివపురం-ఏర్పేడు ప్రధాన రహదారిపై మోదుగుల పాలెం సమీపంలో స్వర్ణముఖి నది కాజ్‌వేపై వరద నీరు ప్రవహిస్తోంది. పాపానాయుడుపేట-గుడిమల్లం ప్రధాన రహదారిపై సీతకాలువలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రాకపోకలు నిలిపివేశారు. కల్యాణి డ్యామ్ నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. మరో పది అడుగుల నీరు చేరితే గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# కేసీఆర్ ఆరోపణలు పెద్ద డ్రామా

ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల అప్పగింతపై గెజిట్‌లో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయన్నారు.

తెలంగాణ సీఎం కేసీఆర్ లేవనెత్తిన అంశాలపై గురువారం ఆయన ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల మీడియా సమావేశంలో కేసీఆర్ తన పేరును ప్రస్తావించారని, ఆయన లేవనెత్తిన అంశాలపై వివారణ ఇవ్వాల్సిన తనపై ఉందని తెలిపారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల కోసం కొత్త ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని కేసీఆర్ డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ట్రైబ్యునల్ ఏర్పాటుకు గతంలోనే తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, కోర్టులో కేసు ఉన్నందున తాము నిర్ణయం తీసుకోలేమని చెప్పినట్లు తెలిపారు. దీంతో రెండు రోజుల్లో పిటిషన్ వెనక్కి తీసుకుంటామని కేసీఆర్ 2020 అక్టోబర్ 6న చెప్పినట్లు తెలిపారు. కానీ ఎనిమిది నెలల వరకు పిటిషన్ వెనక్కి తీసుకోలేదన్నారు. నెల క్రితమే పిటిషన్ ఉపసంహరణకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందన్నారు. ఏడేళ్లు ఆలస్యం కావడానికి తాము, కేంద్రం ఎలా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. ట్రైబ్యునల్ ఏర్పాటులో జాప్యానికి తెలంగాణ ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి అన్నారు. సీఎంల అంగీకారం తరువాత బోర్డుల పరిధి నిర్ణయించామన్నారు. నోటిఫికేషన్‌పై ఎలాంటి వివాదాలు లేవని ఆయన అన్నారు.

# నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యాలయాల రూపురేఖలను మార్చేస్తున్నారు - స్పీకర్ తమ్మినేని



శ్రీకాకుళం : మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యాలయాల రూపురేఖలను మార్చేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు పొందూరు మండలం బొడ్డేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు స్పీకర్ చేతుల మీదగా ప్రారంభోత్సవాలు చేశారు మనబడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా 11 లక్షల 30 వేల రూపాయల నిధులతో పనులు పూర్తి చేసిన పాఠశాలను ప్రారంభించారు అదేవిధంగా సుమారు 21 లక్షల నిధులతో పనులు పూర్తి చేసిన సిసి రోడ్లను ప్రారంభించారు ఆ గ్రామంలో ఒక మహిళ గృహ నిర్మాణ బిల్లు రాలేదని స్పీకర్ కు ఫిర్యాదు చేయగా వారి పేరును ఆన్లైన్లో నమోదు చేసి వారికి బిల్లు అ%శీ%దే విధంగా చూడాలని హౌసింగ్ ఏఈ మోహన్ ఆదేశించారు ఇటువంటి సమస్యలు గ్రామాల్లో పునరావృతం కాకుండా చూడాలని హౌసింగ్ ఏఈ సూచించారు త్వరలో వైయస్సార్ గ్రామదర్శిని కార్యక్రమం ద్వారా అధికారులతో ప్రతి గ్రామం సందర్శిస్తానని ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్ పి టి సి లోలుగు కాంతారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి వండన వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రెగిడి లక్ష్మి, స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి శ్రీవల్లి మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం



గొలుగొండ : నేటి నుంచి గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపిడిఓ డేవిడ్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఉదయం 8 గంటల నుంచి తమ కార్యాలయానికి వచ్చి ఓట్ల నమోదుకు సంబంధించి దరఖాస్తులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తుతోపాటు ఒక ఫోటో పుట్టిన తేదీ వివరాలు ఆధార్ కార్డు అందజేయాలని ఆయన సూచించారు.

# 18న శ్రీ రాధాకృష్ణ మహోత్సవం వేడుకలను జయప్రదం చేయండి

## - జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒమ్మి సన్యాసిరావు



సబ్బవరం : విశాఖపట్నం గోకుల్ పార్క్ శ్రీ రంగపురం సముద్రతీరాన శ్రీ రాధాకృష్ణ ఆలయ ప్రాంగణము నందు ఈనెల 18న గురువారం జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు ను జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఓమ్మి సన్యాసిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ క్రిష్ణ మందిరం లో గురువారం ఉదయం యాదవ ముఖ్య నాయకులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓమ్మి సన్యాసిరావు , మండల యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు భరణికాన బాబురావు( సాయినాథ రావు) పాల్గొని శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ ఈనెల 18న జరుగు శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలకు యాదవులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు ముఖ్య ఉద్దేశం సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా యాదవు లందరు జీవనప్రమాణాలు పెంచుకోవాలన్నారు. చట్టసభలలో సముచిత స్థానాలకు ఐక్యంగా పోరాడాలని యాదవులను కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో సదస్సులు పెట్టి యాదవల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. భరణికాన బాబురావు మాట్లాడుతూ యాదవులు అందరూ ఒకే మాట మీద నిలబడి ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు.

ఈనెల 18న జరిగు శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో బయలుదేరి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సుమన్ (యస్ వేణుగోపాలకృష్ణ) సబ్బవరం మండలం యాదవ సంక్షేమ సంఘం కార్యదర్శి పల్లా తాతారావు, ఈపు అప్పలరాజు, ఆర్.రమణ, పి.సత్యనారాయణ, ఆర్.శేఖర్, జి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ మండల పార్టీ అధ్యక్షులుగా బొద్దపు చిన్నారావు

## ఎమ్మెల్యే అధీప్ కు కృతజ్ఞతలు తెలిపిన బొద్దపు



పరవాడ : వైసీపీ పరవాడ మండల అద్యక్షు లుగా బొద్దపువానిపాలెం గ్రామానికి చెందిన వైసిపి సినియర్ నాయకులు బొద్దపు చిన్నారావును నియమించిన సంగతి అందరికీ తెలిసిందే..ఈ మేరకు గురువారం వైసిపి మండల పార్టి అద్యక్షులు బొద్దపు చిన్నారావు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ని పెందుర్తి లోగల వారి కార్యాలయం లో మర్యాద పూర్వంగా కలిసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ పరవాడ మండ లంలో పార్టీ కార్య క్రమాలు చురుకుగా చేపట్టాలని, రానున్న ఎమ్మెల్యే ఎన్నికలకు పార్టీని సమయత్తం చేయా లని సీనియర్లను, కార్యకర్తలు ను సమన్వయం చేసుకుంటూ పార్టీని నడిపించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బంధం నాగేష్, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ బొద్దపు రమణ, మండల వ్యవసాయ సలహా కమిటి చైర్మన్ కోన రామారావు, కలపాక సర్పంచ్ బొండా కనకారావు, భర్ణికం సర్పంచ్ పెదిశెట్టి పూజశేఖర్, పి. బోనంగి సర్పంచ్ రాజ్ శేఖర్ కల్పనా, గొర్లెవానిపాలెం ఎంపీటీసీ గొర్లె ఎరుకు నాయుడు, బుగిడి గోవింద్, మేడశెట్టి వెంకటరావు, బొద్దపు రమణ(ఆర్మీ ),ఎండీ రాజు, నెల్లి శ్రీను, మరియు నాయకులు కార్యకర్తలు తథితర్లు పాల్గొన్నారు.

# విద్యతోనే దేశ అభ్యున్నతి సాధ్యపడుతుంది

## ఐఏఎస్ఇ విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య శర్మ




ఐఏఎస్ఇ పూర్వ ప్రిన్సిపాల్ శర్మను సత్కరిస్తున్న ఆచార్య శోభశ్రీ

ఏయూ : విద్యతోనే దేశ అభ్యున్నతి సాధ్య పడుతుందని రాజమండ్రి ఐఏఎస్ఇ విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ఎస్.ఆర్ శర్మ అన్నారు. గురువారం ఏయూ ఐఏఎస్ఇ,ఇనిస్టిట్యూటషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్, విద్యావిభాగం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా భారత దేశ ప్రధమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతమం మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం, బాలికా విద్యను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. యువతను విలువైన మానవ వనరులుగా మలచడం, దేశానికి ఉపయుక్తంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. వీరిని తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. సభాధ్యక్షులు ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్, ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ భారత దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులను నిర్మించిన వ్యక్తిగా మౌలానా అబుల్ కలాం అజాద్ నిలచిపోతారన్నారు. విద్య వ్యవస్థ ఆవశ్యతను దార్శినికతతో గుర్తించి ఆయన ప్రోత్సహించారన్నారు. ప్రత్యేక అతిథి విద్యా విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, దేశభక్తి కలిగిన వ్యక్తిగా మౌలానా అబుల్ కలాం అజాద్ విశిష్ట వ్యవస్థలను ఏర్పాటు చేసి విద్యా రంగాన్ని బలోపేతం చేశారన్నారు.ఇనిస్టిట్యూటషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ నూతన విద్య విధానం రూపకల్పన, దేశ ఆర్థిక వ్యవస్థకి విద్యా రంగం దోహదపడుతున్న విధానాలను వివరించారు.

కార్యక్రమంలో ఐఏఎస్ఇ పీజీ బిఓఎస్ చైర్మన్ డాక్టర్ నాగరాజ కుమారి ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదిరతులు పాల్గొన్నారు.

# కాశీపురంలో కార్తీక మాస పూజలు



దేవరాపల్లి : మండలంలోని కాశీపురం గ్రామంలో గ్రామ ప్రజలు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస అన్న సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో కలిసి ముత్యమాంబ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆనంతరం అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరాపల్లి కోపరేటీవ్ అధ్యక్షులు దాసరి గోపి, చల్లా తాతయ్యలు, వంటాకు శ్రీను, బొడ్డు పేరు నాయుడు, బండారు దేముడు నాయుడు , దాసరి మంగు నాయుడు, చలుమూరీ చంద్ర మోహన్, వేచలపు అప్పలనాయుడు , కోటాన వెంకటరమణ (ఎల్. ఐ.సి) చల్లా నాయుడు , కూంద్రపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక బహూకరణ

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి పుస్తకాన్ని అందిస్తున్న సువర్ణ రాజు

ఆంధ్రాయూనివర్శిటీ : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మహన రెడ్డి రెండేళ్ల సంక్షేమ పాలనపై డాక్టర్ జి.కె.డి ప్రసాద్ రచించిన 'జనం కంటిరెప్ప జగన్' పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి పుస్తక ప్రచురణ కర్త, పశ్చిమగోదావరిలోని బిహెచ్ ఎస్ఆర్ అండ్ వివిఎల్ డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఏయూ పూర్వ విద్యార్థి డి.సువర్ణ రాజు అందజేశారు. గురువారం ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుస్తక ప్రతిని అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి రెండేళ్ల సంక్షేమ పాలన, అభివృద్ధి సమాహారంగా ఈ పుస్తకం నిలుస్తుందని వీసీకి వివరించారు. శుక్రవారం ఉదయం పుస్తకావిష్కరణ సభ జరుగు తుందని వీసీకి తెలియజేశారు.

# ఉప ఎన్నికలకు అందరూ సహకరించాలి

## కొయ్యూరు సిఐ స్వామినాయుడు



మాట్లాడుతున్న సిఐ స్వామినాయుడు

కొయ్యూరు : ఈ నెల 14న జరిగే ఉప ఎన్నికలకుఅందరూ సహకరించాలని కొయ్యూరు సిఐ స్వామినాయుడు, కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర కోరారు. బాలారం ఉప ఎన్నిక నేప ధ్యంలో గురువారం గామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంత ఎన్నికలకు గ్రామస్థులు, వివిధ రాజ కీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

# 600 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



స్వాధీనం చేసుకున్న పులుపు

మాకవరపాలెం : మాకవర పాలెం మండలం జి. కోడూరు గ్రామ సమీప ప్రాంతంలో పోలీ సులు నాటు సారా తయారీ కేంద్రంపై గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన ఆరు వందల లీటర్ల బెల్లం పిలుపును ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చ రించారు. పేకాట, జూదం, సారా తయారీ అమ్మకాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సిహెచ్.ఎర్రవరం అంగన్వాడీ కేంద్రం సందర్శన




కేంద్రాన్ని సందర్శిస్తున్న చిన్మయదేవి

గొలుగొండ : ఐసిడిఎస్ ఆర్జెడి చిన్మయిదేవి గురువారం గొలుగొండ మండలం సిహెచ్. ఎర్రవరం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సరుకు నిల్వలను పరిశీలించారు. పిల్లలతో ఆటలు ఆడించి పాటలు పాడించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ జివి.రమణి, సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడీ వర్కర్ సిహెచ్ఎస్.భ్రమరాంబ, హెల్పర్ లోవలక్ష్మీ పాల్గొన్నారు.

# శారదా నది ముంపులో పడి రెండు దున్నలు మృతి



దేవరాపల్లి : మండలంలోని తామరబ్బా పంచాయతీ శివారు లోవ ముకుందాపురం గ్రామంలో గురువారం ఉదయం శారదానది ముంపులో పడి రెండు దున్నలు మృతి చెందాయి.

అదే గ్రామంలోని వంతుల లక్ష్మన్న దొరకు చెందిన రెండు దున్నలు ఎప్పటిలాగే మేత కు లక్షణదొర శారదా నది సమీపంలోని కు పశువులను తోలుకుని వెళ్ళాడు. అవి మేత మేస్తూ ప్రమాదవశాత్తు శారదానది ముంపులో పడి మరణించాయి. సుమారు లక్ష రూపాయల విలువైన దున్నలు కళ్ళముందే చనిపోవడంతో ఆ కుటుంబం బోరున విలపించారు.

# విజయభాను

## సంపాదకీయం

### పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.



కార్తీక మాసంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామి, అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది.

## దాతల ఔదార్యం వెలకట్టలేనిది

### సర్పంచ్ సియాద్రి బుజ్జి



అచ్యుతాపురం : దాతల ఔదార్యం వెలకట్టలేనిదని సర్పంచ్ సియాద్రి బుజ్జి అన్నారు . గురువారం సత్యసాయి సేవాసమితి ఆద్వర్యంలో ఎన్ వెంకటరావు , రమ దంపతుల కుమారుడు కార్తీక్ జ్ఞాపకార్థంగా మండలంలో చీమలాపల్లి పాఠశాలలో 100 మంది విద్యార్థిని , విద్యార్థులకు స్టీల్ కంచాలు , గ్లాసులు , బిస్కట్ ప్యాకెట్లు పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కూడ దాతలగా ఎదగాలన్నారు . ఈ కార్యాక్రమంలో ఎంపిటీసీ ఎన్ నాగేశ్వరరావు , సత్యసాయి సేవాసమితి సభ్యులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## వృద్ధుల కోసం..ప్రత్యేక వైద్య శిబిరం

విశాఖపట్నం : వన్టౌన్లో ఉన్న వివేకానంద అనాథ ఆశ్రమంలో.. వృద్ధుల కోసం.. ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఏజ్ కేర్ ఫౌండేషన్ వైద్య బృందం ఆశ్రమంలోని వృద్ధులతో పాటు స్థానికంగా ఉన్న వృద్ధులకు కూడా.. బిపి,షుగర్, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. నెల రోజులకు సరిపడే మందులు ఉచితంగా అందజేశారు. శీతాకాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రతీ నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని.. డాక్టర్ సూర్య తేజ్ వృద్ధులకు సూచించారు,



## 31వార్డ్ వైసీపీ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ ప్రచారంలో పాల్గొన్న వంశీ



డాబాగార్డెన్స్ : 31 వార్డ్ వైసీపీ అభ్యర్థి ని గెలిపించాలని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక ప్రజలను కోరారు. కార్యక్రమంలో గడప గడప కు కరపత్రాలను పంపిణీ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులతో పాల్గొన్నారు. వార్డ్ పరిదిలో గొల్లల పాలెం, మహిళ కాలేజీ వెనుక ప్రాంతం, ప్రేమ సమాజం , సెంటర్ పాయింట్ హొటల్ ఏరియా, వార్డ్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో స్వయంగా వెళ్లి స్థానిక శ్రేణులతో ప్రచారం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుటకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. వార్డ్ పరిధిలో ప్రజలకు సంక్షేమ ఫలాలు మరింత సులభంగా చేరుటకు స్థానిక కార్పొరేటర్ అభ్యర్థి బిపిన్ జైన్ ను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ శ్రేణులు ,నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాంగం

| | |
|---|---|
| మాసం : కార్తీక; తిథి : అష్టమి ఉ.10.34; ధనిష్ట రా.7.44; వ.రా.2.51 ల 4.30. | గురువారం 12-11-2021 |

**మేషం:** వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **వృషభం :** మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగు తుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం :** ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. **కర్కాటకం :** బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగి పోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. **సింహం :** సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. **కన్య :** మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. **తుల :** ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపా దన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచు కుంటారు. **వృశ్చికం :** నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వా సంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. **ధనుస్సు :** ంవ్యాపారాల్లో పోటీని తట్టు కుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. **మకరం :** స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లస్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాల లోని వారికి సమస్యలు తలెత్తుతాయి . **కుంభం :** వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగిపోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. **మీనం :** కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

## సన్మార్గమే నిర్ధేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



### జనసేన ఆలోచనలు జనంలోకి

## జనసేన తీర్థం పుచ్చుకున్న వైసీపీ కార్యకర్తలు

### జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా, దూరియా





అనంతగిరి : అనంతగిరి మండలం కొండిబా పంచాయతీ పరిధిలో గల జాతర వలస, బోరింగ్ వలస తదితర గ్రామాలలో జనసేన పార్టీ ఎక్స్ ఎంపిటిసి సాయిబాబా, దూరియా గెమ్మెల సన్యాసి రావు ఆధ్వర్యంలో గురువారము ఆయా గ్రామాలలో పర్యటించి, గ్రామ ప్రజలతో సమావేశమై సమస్యల మీద చర్చించడం జరిగినది, ఆయా గ్రామాలలో విద్యార్థులు చదువుకొనుటకు పాఠశాల లేకపోవడం రోడ్డు సదుపాయం లేకపోవడము దీనిపై అక్కడ గ్రామ ప్రజలు విద్యా పరంగా వైద్యం పరంగా గ్రామం ఆమడ దూరంలో ఉండడం వలన నానా ఇబ్బందులు పడుతున్నట్లు జనసేన పార్టీ దృష్టికి తీసుకు వచ్చారు, అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా, సన్యాసి రావు, మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి జాముగూడా బోరింగ్ వలస తదితర గ్రామాలలో తక్షణమే ప్రభుత్వం దృష్టి సారించి పాఠశాల రోడ్డు సదుపాయం కల్పించగలరని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు పరిష్కరించ లేని పరిస్థితిలో ఉందని ప్రజలతో సూచించారు, ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చూడలేదని మన ఆంధ్ర రాష్ట్రం లోనే చూస్తున్నామని, కావున రానున్న రోజుల్లో వైయస్సార్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలోప్రత్యామ్నాయంగా ఎదుగు తున్నటువంటి జనసేన పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని, జనం కోసమే జనసేన పార్టీ పుట్టిందని, మీకు కష్టాలు వచ్చినా, నష్టాలు వచ్చినా జనసేన అందుబాటులో ఉంటుందని మీకు అండగా నిలబడతారని వారితో సూచించారు, అనంతరం వైసిపి కార్యకర్తలు జి,అప్పా రావు, గెమ్మెల, పండన్నా గెమ్మెల, మహాదేవ్, కొర్ర జగన్నాథం, వీరితో పాటు సుమారు 25 మంది వైసిపి కార్యకర్తలు సాయిబాబా, సన్యాసి రావు, ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, వారికందరికీ మాజీ ఎం పి టి సి సాయి బాబా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తో పాటు గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## అమరావతి రైతులపై లాఠీచార్జి అమానుషం



దేవరాపల్లి : ఉద్యమకారులపై లాఠీఛార్జి చేయడం దారుణమని దేవరాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా మారిందని. ప్రకాశం జిల్లా చదలవాడ వద్ద పోలీసులు రైతుల పై లాఠీఛార్జ్ చేయడం దీంతో పోలీసులు రైతులకు మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో నాగార్జున అనే రైతు చేయి విరిగిపోవడం చాలా అన్యాయమని, పాదయాత్రలో పాల్గొనేందుకు వస్తున్న ప్రజలు పోలీసులు అడ్డుకోవడం రోడ్లపై చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం వంటి దుస్సాహసాలు ఎన్ని చేపట్టినప్పటికీ అమరావతి రైతుల పాదయాత్ర ముందుకు సాగుతూనే ఉంది. ఇటువంటి తరుణంలో ఉద్యమకారులపై లాఠీఛార్జి చేయడం, ఈ పాదయాత్ర జగన్ సర్కార్ కు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. పోలీసులను ఉపయోగించి అడుగడుగునా ఆటంకాలు కల్పించడం న్యాయమా, స్వతంత్ర భారతావనిలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న ఈ ప్రభుత్వం మొండి వైఖరికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పనున్నారని, ధర్మాసనం ఉత్తర్వులు కూడా పోలీసులు లెక్క చేయకపోవడం ఈ ప్రభుత్వ పరిపాలనా విధానానికి అద్దం పడుతుందని ఆయన పేర్కొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



భీమునిపట్నం : ఆర్ డబ్ల్యు ఎస్ లో పనిచేస్తున్న వాల్ పంప్ ఆపరేటర్ వాచ్ మెన్ ఎలక్ట్రిషన్ తొమ్మిది నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని భీమిలి ఆర్ డబ్ల్యు ఎస్ భీమిలి డివిజన్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి ఆర్ ఎస్ ఎన్ మూర్తి సిఐటియు అధ్యక్షులు మాట్లాడుతూ పద్మనాభం ఆనంద పురం భీమిలి మండలాల్లో ప్రజలకు మంచినీరు సప్లై చేస్తున్న కార్మికులకు 9 నెలలు వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ బకాయిలు పెట్టి ఉన్నారనీ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అందరూ నిరుపేదలు జీతాలు చెల్లించకపోతే ఏమి తిని కార్మికులు పని లేక వస్తారని అందువలన వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇరవై ఒక్క వెయ్యి ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ వర్తింపు చేసేటట్టు ఆర్ డబ్ల్యూ ఎస్ చర్యలు చేపట్టాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవ్వ నర్సింగ్ రావు బి సత్యనారాయణ పి అప్పారావు నల్ల జట్ల నాయుడు బి.సురేష్ వై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఐటిడిఎ పిఓ మండలంలో పర్యటన





సారవానిపాలెం వాగు దాటుతున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకిగోపాలకృష్ణ

అనంతగిరి : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. వాలసి, లంగపర్తి గ్రామ సచివాలయాలు, డముకు, కాశిపట్నం, సెరవానిపాలెం, ధన్యరాయి అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ తనిఖీ చేశారు. గ్రామాల్లో జ్వరాలు, కోవిడ్ టీకాలు పై ఆరా తీశారు.

అందరకి రెండవ విడత వాక్సినేషన్ వేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యపు పనులు చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు,గర్భవతులకు సరఫరా చేస్తున్న పోషకాహారం వివరాలను అడిగి తెలుసు కున్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల స్వీకరణకు బాక్సు ఏర్పాటు

నాతవరం : ఉపాధి హామీ పథకంలో సమస్యలు, ఫిర్యాదులు స్వీకరణకు మండల పరిషత్ వద్ద ప్రత్యేక బాక్సు ఏర్పాటు చేశామని జిల్లా అంబుడ్స్‌మేన్ చిన్నయ్యదొర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంబుడ్స్ బాక్స్‌పై ఫోన్ నెంబర్లు కూడా ఉంటాయన్నారు.

ఫిర్యాదుల ఆధారంగా...

జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## గుంతలు పూడ్చిన పంచాయతీ అధికారులు



పాడేరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాడేరు పట్టణంలో అనేక ప్రధాన రహదారులు గుంతల మయంగా మారడంతో వాటిని పంచాయతీ అధికారులు గుర్తించి గురువారం పంచాయితీ ఈవో శివరాం,చింతలవీధి డిడిఓ దివాకర్ ఆధ్వర్యంలో పాడేరు నుంచి అరకు పెదబయలు ముంచంగిపుట్టు జోలపుట్టు వెళ్లే ప్రధాన రహదారిలో తాలరిసింగి కేంద్రీయ ఆశ్రమ ఉన్నత పాఠశాల ముందు గుంతలను మట్టితో పంచాయతీ అధికారులు పూడ్చి వాహనదారులకు ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా చేశారు. పంచాయతీ అధికారులు తాత్కాలికంగా వాహనదారులు ప్రమాదానికి గురి కాకుండా చేసినందుకు అనేకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ ఈవో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎక్కడ ఇటువంటి గుంతలు ఉన్న అన్ని కూడా మట్టితో పుడుస్తామని, పాడేరు పట్టణంలో ఎక్కడ మురుగు కాలువలు లేకుండా చూస్తానని, పట్టణలో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు చెత్త చెదారం అంతా కూడా డస్ట్బిన్లో వేయాలని ఆయన కోరారు.ఎవరైతే వ్యర్థాలను డస్ట్బిన్లో వేయకుండా రోడ్లపై పడేస్తారో అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలవీధి వై సర్పంచ్ టి సురేష్ కుమార్ పంచాయతీ పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

### రేఖవానిపాలెం విజయంతో

## భీమిలి తెలుగుదేశం పార్టీకి కంచుకోట పునరావృతం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీకి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి యరబాల సత్యనారాయణ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు అన్నారు. యరబాల సత్యనారాయణ గెలుపు కోరుతూ సంఘీభావంగా భీమిలి జోన్ 3వ వార్డు నుండి టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు వెళ్లి గంటా నూకరాజు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ రేఖవానిపాలెం పంచాయతీలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలయొక్క స్పందన చాలా బాగుందని, తప్పకుండా యరబాల సత్య నారాయణ విజయం సాధిస్తారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు రాజకీయ మార్పు కోరుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసే వ్యక్తిని, నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిని గెలిపించుకోవాలని అన్నారు. ప్రజలందరూ సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటువేసి యరబాల సత్యనారాయణను అత్యదిక మెజారిటీతో గెలిపించాలని గంటా నూకరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కాసరపు నాగరాజు, కొక్కిరి అప్పన్న, సంకురు భుక్త జోగారావు, గండిబోయిన పోలి రాజు, టీఎన్టీయూసీ నాయకులు వియ్యపు పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై స్పందించాలి



అచ్యుతాపురం : ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందించి సిపిఎస్ రద్దు చేసి, 50 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి చిన్నబ్బాయి డిమాండ్ చేశారు .గురువారం అచ్యుతాపురం యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు నిడదవోలు శ్రీనివాసురాజు, సబ్బారపు నూకరాజు ఆద్వర్యంలో మండలంలో గల పూడిమడక, అచ్యుతాపురం, హరిపాలెం, కొండకర్ల, పెదపాడు, ఎం.జె.పురం ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల నుండి యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో....

జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి, కె సుభాషిణి దేవి, సువర్ణలత, జి.ఎస్.ప్రకాష్, పి.రేఖ, కెజమురళికృష్ణ, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### విజయరామరాజు పేట లో ఘనంగా

## షిరిడి సాయి బాబా నూతన ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



చోడవరం : బుచ్చయ్య పేట మండలం విజయరామరాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన షిరిడి సాయి బాబా ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం బుధవారం, గురువారం రెండు రోజుల పాటు అత్యంత ఘనంగా జరిగింది. గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు, ఆంధ్రప్రభ చోడవరం డివిజన్ ఇంచార్జ్ దొడ్డి వెంకట ముత్యాల నాయుడు,



జగదీశ్వరి (డివిఎం.నాయుడు) తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు చేశారు. దేవి ఉపాసకులు, రామాయణం రాజేశ్వర శర్మ శిష్య బృందం ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రయుక్తంగా హోమ క్రతువులు, విగ్నేశ్వర స్వామి, దత్తాత్రేయ సమేత షిరిడి సాయిబాబా కు విశేష పూజలు, అర్చనలు జరిపారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వ హించారు. సాయంత్రం షిరిడి సాయి భజనావళి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మషడిపల్లి లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు



దేవరాపల్లి : మండలంలోని మషడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర సమర యోధుడు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలల్లో విద్యార్థులను సమావేశపరిచి ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా విద్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఉదయభాస్కర్ మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులు విద్యా శాఖ మంత్రి చేసిన ఆజాద్ వంటి మరెందరో దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ, తదితర ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలామ్ జయంతి వేడుకలు



పాడేరు : భారత తొలి విద్యాశాఖ మంత్రి భారత రత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో మౌలానా ఆజాద్ చిత్ర పటానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల క్రిష్ణ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. అనేక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసి శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారని చెప్పారు.జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. యూజీసీ, ఐఐటీలు ఏర్పాటు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ వి ఎస్ ప్రభాకర రావు, గిరిజన సంక్షేమశాఖ శాఖ ఈ ఈ కె.వి.ఎస్.ఎన్.కుమార్, డిఇ అనుదీప్, అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ సమావేశంలో ఎంపీ మాధవి



కొయ్యూరు : గురువారం ఢిల్లిలో పార్లమెంట్ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షుడు కిరీట్‌ప్రేమ్‌జి భాయ్ సోలంకి ఆధ్వర్యంలో జరిగిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ సమావేశంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి హాజరయ్యారు. ఈ భేటి ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్ యొక్క ఆర్థికంగా స్థితిగతులపై ఈ సమావేశంలో భాగంగా భేటి అయ్యారు.

## ఫుట్‌బాల్ కు విశాఖలో తగిన ప్రాచుర్యం కల్పించేందుకు క్రీడాకారులు కృషి చేయాలి

### జివియంసి 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : విశ్వవ్యాప్త క్రీడ ఫుట్ బాల్ కు విశాఖలో తగిన ప్రాచుర్యం కల్పించేందుకు క్రీడాకారులు కృషిచేయాలని జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. బుధవారం ఫుట్ బాల్ అసోసియేషన్ అఫ్ విశాఖ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియం లో ఫుట్ బాల్ డివిజన్ లీగ్ మ్యాచ్ లను అయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విశాఖలో ఎంతోమంది ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చదువుకు,క్రీడలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు, క్రీడాభి మానులు ఉత్సాహంగా పాల్గొని పోటీలను తిలకించారు.

**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించిన రాష్ట్ర సమాచార కమిషనర్ ఆర్. శ్రీనివాసరావు .వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి పూజాదికాలు నిర్వహించిన తదుపరి వేద ఆశీర్వచనము .శేశ వస్త్ర.తీర్థ ప్రసాదములు. సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ వీరాం బాబు వారి ద్వారా అందజేయడం జరిగినది.**



## యూనియన్ బ్యాంక్ లో 103 సంవత్సరాల సెలబ్రేషన్‌లు



భీమునిపట్నం : స్థానిక యూనియన్ బ్యాంక్ లో 103 సంవత్సరాల సెలబ్రేషన్ లు బ్రాంచ్ మేనేజర్ వై వి నాయుడు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఇందులో అసిస్టెంట్ మేనేజర్ ఏ సుదీర్ ,బ్యాంక్ సిబ్బంది పి హరి బాబు,వర్మ శివాజీ కస్టమర్స్ పాల్గొన్నారు.

## గునుపూడి పాఠశాల 60 వసంతాల వేడుకలకు ఏర్పాట్లు



నాతవరం : నాతవరం మండలం గునుపూడి హైస్కూల్ 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 13న వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1961 నుంచి 2000 సంవత్సరం వరకు చదువుకున్న సుమారు 1000 మంది విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సమ్మేళనంలో సుమారు 30 మంది పూర్వ ఉపాధ్యాయులను సత్కరించ నున్నారు. ఈ మేరకు గురువారం కమిటీ సభ్యులు ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంకంరెడ్డి జమీలు, గునుపూడి గ్రామానికి చెందిన గొర్రె నాగేశ్వరరావు, పైల పోతురాజు, నాగేశ్వరరావు, వెంకట రాంబాబు, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి 31 మరియు 61 వార్డుల్లో జరిగే ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ పిలుపు**



విశాఖపట్నం : జివియంసి 31 మరియు 61 వార్డుల్లో త్వరలో జరిగే ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలి పించాలని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్య నారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు అభ్యర్థులు గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడే పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు . %+జ౨౩% లో వైఎస్సార్సీపీ అధికారంలో వున్నందున ఈ రెండు వార్డుల్లో వైసీపీ గెలుపు కారణంగా మరింత అభవృద్ధికి దోహద పడుతుందని ప్రజలు వైఎస్సార్సీపీని గెలిపించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## క్రైస్తవ సోదరులు బైబిల్ గ్రంధాన్ని అందరూ బాగా చదవాలి



కొయ్యూరు : కొయ్యూరులో సువార్త మహా సభలు పండుగలను ఘనంగా నిర్వహించారు. చివరి రోజున వచ్చిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి భర్త, నేను సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు బైబిల్ గ్రంధాన్ని అందరూ బాగా చదవాలి, భక్తుల జీవితాలకు మాదిరిగా బ్రతకాలి అని సూచించారు. భక్తుల జీవితాలను గురించి కొద్దిపాటి ప్రసంగం చేశారు. క్రైస్తవ సోదరులు, యూత్ అందరూ శివ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవకులు, ప్రజల నాయకుడు ప్రజా అభిమానీ ఎవరికి ఏ కష్టంలో ఉన్నా నేనున్నాను అంటూ చేయూతనందిస్తూ ప్రజల మన్నలను పొందుతున్న అనేక మంది నాయకులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారంటూ ఈ సందర్భంగా కొయ్యూరు మండల క్రైస్తవ బోధకులు, క్రైస్తవులు శివ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.



## వలస బాట పడుతున్న గ్రామాలు

మాకవరపాలెం : గ్రామాల్లో ఉపాధి కరువు కావడంతో పొట్ట చేత పట్టుకొని వలస వెళ్లిపోతున్నారు. మాకవరపాలెం మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన సుమారు 50 మంది పైగా పనుల కోసం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. గత కొంత కాలంగా గ్రామంలో ఉపాధి పనులు గాని, వ్యవసాయ పనులు గాని లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో చేసేది లేక తెలంగాణ రాష్ట్రంకు పనుల కోసం గ్రామం నుంచి బయలుదేరి వెళుతున్నారు. ప్రభుత్వాలు వలసల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న అది ఆచరణలో అమలు కాకపోవడంతో ఇలా వలసలు పోతున్నారు.

## స్పందించిన అధికారులు



అనంతగిరి : అనంతగిరికి మారుమూల పంచాయతీలు అయిన జీనబాడు పినకోట,పెదకోట, కీవర్ల,పంచాయితీల్లో రోగాలుతో గిరిజనులు మంచం పట్టారని సిపిఎం పిర్యాదుపై, పత్రికల్లో వచ్చిన వార్తలకు జిల్లా వైద్య అధికారులు స్పందించి బుధవారం రాత్రి వరకు నాలుగు పంచాయతీలోను పర్యాటించారు అరిమాన గరువు చింతపాక మల్లంపాలెం పినకోట వెలగలపాడు రేగులపాలెం పెదకోట గ్రామాల్లో జ్వరాలతో బాధపడుతున్న రోగులను వివరాలు అడిగి తెలసుకున్నారు ఈప్రాంతంలోని పరిస్థితిలు జిల్లా కలెక్టర్ కు పీఓ గారికి వివరిస్తామని అధికారులు తెలిపారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మాట్లాడుతూ, వైద్య అధికారులు స్పందించినందుకు అబినందనీయమైన విషయమన్నారు,అయితే దీని వలన గిరిజనులుకు ఉపయాగం లేదని వెంటనే గ్రామాల్లో విస్తృతంగా మేగా మేడికల్ క్యాంపులు పెట్టాలని గిరిజనులుకు మేరుగైన వైద్యం అందించాలని లేబ్ టెక్నీషియన్ అందుబాటులో ఉంచాలని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని డెంగ్యూ మలేరియా వైరల్ జ్వరాలకు మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు, ఈపంచాయతీలు పరిదిలో దాదాపుగా 75 వరకు గిరిజన గ్రామాలు ఉన్న ఎవరికి ఆరోగ్యం బాగోలెక పోయిన,కనీసం అంబులెన్స్ కో మరి ఏ వైద్యుకైన పోన్ చేద్దామన్న సిగ్నల్ సమస్య వలన పోన్లు పనిచేయని పరిస్థితి ఉందన్నారు అత్యదునికమైన టెక్నాలజీతో దేశం అబివృద్ది పథంలో నడుస్తుందని చేప్పుకుంటున్న,పాలకులు స్వతంత్రరం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్న నేటికీ ఈప్రాంతంలో పోన్ కు సిగ్నల్ సౌకర్యం ప్రభుత్వ కల్పించలేక పోయిందని తెలిపారు ఈప్రభుత్వం ఆదికారంలోకి వచ్చిన తరువాత పారిశుధ్య పూర్తిగా లోపించిందని పంచాయతీలు నిదులు కొరతతో కొట్టిమిట్టులాడు తున్నాయని తెలిపారు సంక్షేమ పథకాలు స్కీములు పట్ల ఉన్న శ్రద్ధ గిరిజనులు అబివృద్ధిపట్ల లెదన్నారు కరోనా మహమ్మారి నుండి గిరిజనులు బైటపడినా , అంటువ్యాధులు డెంగ్యూ మలేరియా జ్వరాలుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి మేడికల్ క్యాంపులు పెట్టి గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ టవర్ ఎర్పాటుచేయాలని వెంకన్న కోరారు,

## రాధకృష్ణా మహెూత్సవ పాలు పెరుగులయదు మేళాను జయప్రదం చేయండి



పరవాడ : పరవాడ మండలము బొట్టవాని పాలెం మరియు రేఖవానిపాలెం గ్రామాల యాదవ బంధువులను ఈ నెల తేది: 18-11-2021 గురువారం విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అర్ కె బీచ్ గోకుల్ పార్క్ వద్ద జరిగే శ్రీ రాధా కృష్ణ మహెూత్సవం పాలు పెరుగుల యదు మేళా కార్యక్రమానికి పరవాడ మండల యాదవ సంక్షేమ సంఘం నాయకులు ఆహ్వానం పలికారు.

ఈ కార్య క్రమంలో ప్రతి ఒక్కరు విధిగా హజరు కావాలాని కోరారు.

ఈ కార్య క్రమంలో అధ్యక్షులు బంధం వెంకట రమణ, మండల యువత అధ్యక్షులు పల్లా గోవింద్, సారిపల్లి జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి యలమంచిలి భాస్కర్ ,జిల్లా ఉపాధ్యక్షులు బోర సోమినాయుడు , జిల్లా అధికార ప్రతినిధి కర్రీ అప్పలరాజు , జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వియ్యపు చిన్న , మండల మాజీ అధ్యక్షులు వియ్యపు సూర్య చంద్ర , రేఖ రామారావు ,మొల్లి గంగాదార్, సీర రాజేష్ మరియు యాదవ పెద్దలు యూత్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెదేపా ఒక సిద్ధాంతం లేని పార్టీ

## - అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్



గాజువాక : తెదేపా ఒక సిద్ధాంతం లేని పార్టీ అని, పార్టీ నాయకుల మాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని అనకాపల్లి ఎమ్మెల్యే, వైకాపా అధికార ప్రతినిధి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. జీవీఎంసీ 61వ వార్డు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైకాపా అభ్యర్థి కొణతాల సుధ ను వార్డ్ కార్పొరేటర్ గా గెలిపించాలని కోరుతూ గురువారం ప్రచారం చేపట్టారు. అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ అయిన తెదేపా ద్వంద వైఖరి అనుసరిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న 31వ 61వ వార్డ్ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు తప్పక గెలుస్తారని పేర్కొన్నారు. సాధారణంగా ఉప ఎన్నిక జరిగినచోట గెలిచిన అభ్యర్థి కుటుంబ సభ్యుల్ని ఉప ఎన్నికలలో నిలబడతారని సిట్టింగ్ క్యాండెట్ కి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల్ని నిలబెట్టే సాంప్రదాయం ఉండదని, కానీ ఆ సంప్రదాయాన్ని ప్రతిపక్ష తేదేపా తుంగలో తొక్కిందని విమర్శించారు. చిత్తూరు జిల్లా చిత్తూరులో జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ వైఖరి బయట పడిందని ఆరోపించారు. అందువల్లే 31 వార్డులో తమ అభ్యర్థిని పోటీలో నిలబెట్టవలసి వచ్చిందని అమర్ తెలిపారు. ఎన్నిక ఏదైనా గెలుపు వైకాపా దేనని అన్నారు.ఈ సమావేశంలో ఉత్తర నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ కేకే రాజు, నాయకులు బద్రి, కార్పొరేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.


# సీపీఎం 23 వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి




అచ్యుతాపురం : సీపీఎం 23 వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సీపీఎం మండల కన్వీనర్ రొంగలి రాము అన్నారు . గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఎం 23 వ జిల్లా మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుంద్రపు సోమునాయుడు , సిహెచ్ అప్పారావు , రామ్ కుమార్ , కె కుమార్ , చిరంజీవి తదితరులు పాల్గొన్నారు .

# కట్టు కథలతో రెచ్చగొట్టడం బాబు సహజ లక్షణం

- ఎయిడెడ్ విద్యాసంస్థలు అప్పగింత పూర్తిగా స్వచ్ఛందమే
- జనం తరిమేసారన్న ఉక్రోషంతో లోకేష్ వీరంగం
- ప్రక్క రాష్ట్రాలతో సహృద్భావ వాతావరణం జగన్ ద్వారా సాధ్యం
- గ్రామ సచివాలయాల పనితీరును ప్రశంసించిన కేంద్ర జలశక్తి శాఖ
- ఎంపి ల్యాడ్స్ ను కొనసాగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం
- సీఎం జగన్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో శరవేగంగా వ్యాక్షినేషన్
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : తమ ఉనికిని కాపాడుకోవడానికి చివరికి ఆ దేవుడిని సైతం వాడుకున్నారు విపక్షనేతలు. అప్పుడు విగ్రహాలపై దాడులు ఇప్పుడు విద్యార్థులపై దాడులంటూ కట్టుకథలతో రెచ్చగొడుతున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలుఅంశాలు వెల్లఢించారు. 1999లో ఎయిడెడ్ విధ్యా సంస్థల్లో పోస్టులు భర్తీ అవసరం లేదంటూ జిఓ ఇచ్చి వాటిని నిర్వీర్యం చేసిన ఘణుడు నేడు డ్రామాలాడుతున్నాడని అన్నారు.రాష్ట్రంలో నిర్వీర్యమైన ఎయిడెడ్ విధ్యాసంస్థల్లోని విధ్యార్థులకు అత్యుత్తమ విధ్యనందించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టిందని అన్నారు. స్వచ్ఛందంగా అప్పగించే ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వపరంగా అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందివ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. కేవలం యాజమాన్యాల అంగీకారంతోనే విద్యాసంస్థల విలీనం జరుగుతుందని తద్వారా ప్రభుత్వ పరిధిలో మరింతగా అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. రాష్ట్రంలోని 2249 ఎయిడెడ్ విద్యాసంస్థల్లో 1446 సంస్థలు అస్థులు మినహా సిబ్బంది విలీనానికి అంగీకారం తెలిపాయని అన్నారు.జనం తమను తరిమేసారన్న ఉక్రోషంతో ఏవర్నీ రోడ్లపై తిరగనివ్వం, తరిమికొడతామంటూ లోకేష్ అసభ్య పదజాలంతో వీరంగం వేస్తున్నాడని అన్నారు. గతంలో తానేసిన రోడ్డుపై నడుస్తున్నారని, ఓటువేయకపోతే తాటతీస్తానని చంద్రబాబు బెదరించాడని గుర్తుచేసారు. మంత్రాలకు చింతకాయలు రాలవు, బెదిరిస్తే ఓట్లు రావు బాబు అని హితవు పలికారు.అధికారంలో ఉన్నన్నాళ్లు పొరుగు రాష్ట్రాల సిఎంలతో చంద్రబాబు నాయుడు ఉప్పు- నీరులా వ్యవహరించాడని, తాను రాజకీయాల్లోకి వచ్చేటప్పటికి వాళ్లెవరికీ అడ్రస్ లు లేవని, చివరకు మోదీ, అమిత్ షాలు కూడా తనకంటే జూనియర్లేనని హేళన చేసాడని గుర్తు చేసారు. జగన్మోహన్ రెడ్డి వచ్చాక ప్రక్క రాష్ట్రాలతో సహృద్భావ వాతావరణం నెలకొల్పారని ఫలితంగా దభాబ్దాల కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న అంతర్రాష్ట్ర సమస్యలపై కదలిక మెదయ్యిందని అన్నారు.గ్రామ సచివాలయాల పనితీరు అద్భుతంగా ఉందని కేంద్ర జలశక్తి శాఖ ప్రశంసించిందని 73 వ రాజ్యాంగా సవరణ స్ఫూర్తితో ఏర్పడ్డ గ్రామ సచివాలయాల ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమయ్యిందని అన్నారు. మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేర్చడంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు సాటిలేదని అన్నారు.ఎంపి ల్యాడ్స్ స్కీంను కొనసాగించాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం హర్ణణీయమని అన్నారు. ఈ నిర్ణయంతో ఎంపీలు తమ నియోజక వర్గ పరిధిలో త్రాగునీరు, ప్రాధమిక విద్య, పబ్లిక్ హెల్త్ మరియు పారిశుధ్యం మెగులగు అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవచ్చని అన్నారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను తమవంతుగా ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో కోవిడ్ వ్యాక్సినేషన్ శరవేగంగా సాగుతోందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాక్సినేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారని అన్నారు. 18 ఎళ్లు పైబడిన వారిలో 55.13% మందికి రెండు డోసులు వ్యాక్షిన్ వేయడం పూర్తయ్యిందని అన్నారు.

### నాయిబ్రాహ్మణ సేవా సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారం

రాజమహేంద్రవరంబ: రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం 2021 సంఘ అడహక్ (ఎన్నికల) కమిటీ ఛైర్మన్ అందనా పల్లి సత్యనారాయణ వైస్ ఛైర్మన్ రాలి పైడిరాజు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంఘం నిబంధనల ప్రకారం నామినేషన్ వేసి ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షులు కందికొండ అనంత్, ప్రధాన కార్యదర్శి తాడి దుర్గాప్రసాద్, కోశాధికారి ముక్కాల సందీప్, ఉపాధ్యక్షుడు పెండ్యాల నవీన్, సహాయ కార్యదర్శి కరాచీ శ్రీను వీరి పాలకవర్గానికి సెప్టెంబరు 9 వతేదీ నుంచి రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం బాధితులు సంఘ సభ సమక్షంలో అప్ప చెప్పటం జరిగినది. మరియు నామినేటెడ్ పదవుల్లో రాజనా సత్తిబాబు, తాడివలస రవికుమార్, తాతపూడి దుర్గాప్రసాద్ పిరిడి రామకృష్ణకి సెప్టెంబరు 9నుంచి ఈపాలకవర్గానికి 3ఏళ్ళ కాల పరిమితితో సంఘ పాలన సాగించిన వలసినదిగా తెలియజేసారు.

# కేంద్ర ప్రభుత్వంపై నిందలు మానండి..

- వైఎస్ఆర్‌సీపీ మంత్రుల మాటలు దారుణం..
- బీజేపీ రాష్ట్ర నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి



విశాఖపట్నం : రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేంద్రంతో సఖ్యతగా ఉంటే మంచిదని బీజేపీ రాష్ట్ర నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలపై వైఎస్ఆర్ సీపీకి చెందిన మంత్రులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ నిందలు మోపడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. మంత్రులు బీజేపీకి రాష్ట్రంలో ఏం బలం ఉందని అడుగుతున్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు బీజేపీతో జతకడితే అప్పుడు ముఖ్యమంత్రి అయ్యారని.. బీజేపీతో ఎప్పుడు పొత్తు లేదో అప్పుడు జీరోగా మారారన్న విషయాన్ని గ్రహించాలన్నారు. 175 నియోజకవర్గాల్లో బీజేపీ చంద్రబాబు విధానాలను ఎండగట్టడం వల్లనే రాష్ట్రంలో వైఎస్ఆర్సీపి ప్రభుత్వానికి 151 సీట్లు వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. పెట్రోల్ ధరలపై వ్యాట్ తగ్గించాలని బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తే దానిపై రాష్ట్ర మంత్రులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడారని విమర్శించారు. కేంద్ర స్థాయిలో చక్రం తిప్పిన చంద్రబాబుకు ఏ గతి పట్టిందో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా లేకపోతే జగన్ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇదే విధానం అవలంబిస్తే మళ్లీ పాత పరిస్థితులే పునరావృతం కావడం ఖాయమన్నారు. రాష్ట్ర మంత్రులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయకుండా తులనాడటం మాని కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి కృషిచేసేలా సిఎం జగన్మోహన్ రెడ్డి సూచనలు చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పెట్రోల్ ధరలు కేంద్ర ప్రభుత్వమే తగ్గించాలని మాకు సంబంధం లేదంటూ మంత్రులు వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించిందన్నారు. చాలా రాష్ట్రాలు పెట్రోల్ పై వ్యాట్ టాక్స్ తగ్గించడం ద్వారా పెట్రోల్, డీజిల్ ధరల రేట్లలో తగ్గుదల కనిపించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా నవరత్నాలతో పాటు పెట్రోల్ ధరలను తగ్గిస్తామని జగన్ ఇచ్చిన హామీని కూడా తుంగలో తొక్కి పాలన సాగించడం సమర్థనీయం కాదన్నారు.

ఇతర రాష్ట్రాల్లో పెట్రోల్ ధరల్లో తగ్గుదల ఉండటం వల్లనే బోర్డర్లో ఉన్న ప్రాంతాలకు వెళ్లి అక్కడ కొనుగోలు చేస్తున్నారన్నారు. అందువల్ల ఆయా రాష్ట్రాలకు ఆదాయం పెరిగి రాష్ట్రానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని ఈ విషయాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తక్షణం స్పందించాలని విన్నవించారు. మళ్లీ 175 నియోజకవర్గాల్లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆపి ప్రభుత్వ విధానాలను ఎండగడితే ఏమవుతుందో గ్రహించాలని హితవు పలికారు. రాష్ట్రాభి వృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకుని ముందుకు సాగాలని నీరుకొండ వీరన్నచౌదరి విజ్ఞప్తి చేసారు.

# ప్రత్యేక హెూదా ఇచ్చి ఉంటే ఆర్థిక పరిస్థితి ఇలా ఉండేది కాదు

### - రాష్ట్ర పరిస్థితికి కేంద్ర విధానాలు కొంత కారణం

### -ద్రావిడ విశ్వ విద్యాలయం మాజీ వీసీ,యు.పి.ఎస్.సి పూర్వ సభ్యుడు ఆచార్య కె.ఎస్.చలం



విశాఖపట్నం : రాష్ట్రం లో మిగులు భూములు పై కమిటీ వేసి ఆ భూములు ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలి. దళితులు వెనుకబడిన వారికి ఇచ్చిన భూములు అభివృద్ధి పేరున తీసుకుంటే నిరుద్యోగం పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితికి కొంతవరకు కేంద్ర ప్రభుత్వం కారణం. మనం ప్రత్యేక హెూదా అడగక పోవడం నష్టం. ప్రజలు యిప్పుడు స్పందించాలి.

ప్రభుత్వాలు ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకొడానికి ప్రజా ఆస్తులు తనఖా పెట్టే విధానం సరైన విధానం కాదని ద్రావిడ విశ్వ విద్యాలయం పూర్వ ఉప కులపతి, యు పి ఎస్ సి పూర్వ సభ్యుడు ఆచార్య కె ఎస్ చలం అభిప్రాయం వ్యక్తం చేశారు.

గురువారం ఉదయం విశాఖ ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో మార్క్సిస్టు అధ్యయన కేంద్రం నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి - ప్రజా స్పందన అన్న అంశంపై ఆచార్య చలం ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ విశాఖ నగరాన్ని చూపించి అభివృద్ధి అంటే ఇదేనని పాలకులు చెప్పడం అన్యాయమని, ఉత్తరాంధ్ర లో ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లా గిరిజన మండలాలలో నివసిస్తున్న గిరిజనులు, వెనుకబడిన ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాలకులు ప్రతీ ఏటా ప్రవేశ పెట్టిన బడ్జెట్లో అంకెలలో చూపిస్తున్న లెక్కలు క్రింద స్థాయిలో అమలు జరగలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు అనేక రకముల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేతున్నామని వాటి అమలు పేరుతో భావి తరాలకు ఉపయోగపడే విలువైన ప్రజా ఆస్తులు తనఖా పెట్టడమంటే ఆ అస్తులు మరిచిపోవడమేనని విశాఖలో ఉన్న విలువైన ఐటీఐ, పాల్ టెక్నిక్ ,విశాఖ అర్బన్ కార్యాలయం సముదాయం, బక్కనపాలెంలో ఉన్న వికలాంగుల శిక్షణా కేంద్రం తదితర 14 సస్థలను తనఖా పెట్టడం ప్రజలకు తీవ్రమైన అన్యాయం చెయ్యడమేనని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు నడపడానికి ఇతర ఆదాయ మార్గాలు అన్వేషించాలి గాని ప్రకృతి సంపదలను అమ్మివేయడం,తనఖా పెట్టడం సరైనది కాదని ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఏడా పెడా హామీలు ఇవ్వడం అవి అమలుకు ప్రజా ఆస్తులు అమ్మడం మంచిది కాదని మరి ముఖ్యంగా ఉత్తరాంధ్ర భూములు అమ్మడమే పనిగా పెట్టుకోవడం అన్యాయం అని అన్నారు.కోస్తా జిల్లాలు, అమరావతి భూములు ప్రభుత్వ ఆధీనంలో వేల ఎకరాలు ఉన్నాయని గుర్తు చేశారు. వాటిని రుణాల కోసం వినియోగించుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

ప్రజలు ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీలు అమలుకు పోరుసల్పాలని విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చా గోష్ఠిలో విశాఖపట్నం మార్క్సిస్టు అధ్యయన కేంద్రం నిర్వాహకులు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యన్నారాయణమూర్తి,ఎం పైడిరాజు, కె సుబ్బరాజు, ఎ యు ప్రొఫెసర్ శ్రీనివాస్, క్షేత్రపాల్, అరసం ఉప్పల అప్పలరాజు, శ్యాంసుందర్,ఎస్ కె రెహ్మాన్, కె సత్యనారాయణ, ఎ ఐ ఎస్ ఎఫ్ నాయకులు జి ఫణీంద్ర, నాగరాజు, రాంప్రభు, విజ్ఞానంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ సంక్షేమం కోసమే బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ

బ్రాహ్మణ కోపరేటీవ్ క్రెడిట్ సొసైటీ మేనేజర్ పుల్ల కవి శ్రీకాంత్

కాకినాడ : ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణులకు తోడ్పాటు అందించడం కొరకు బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ పనిచేస్తున్నదని ఆసంస్థ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. ఇది బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు అనుబంధ సంస్థఅని తెలియజేస్తూ ఆ సంస్థ ఛైర్మన్ సుధాకర్ అందిస్తున్న సహాయ సహకారాలతో తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా తమ సేవలు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని శ్రీకాంత్ అన్నారు.అందులో భాగంగా త్వరలో రాజమహేంద్రవరంలో త్వరలో ఇంకొక శాఖను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.ఈసంస్థలో సేకరించిన ఫిక్స్ డిపాజిట్లు,రికరింగ్ డిపాజిట్లుపై 5శాతము నుండి 8శాతం వరకు వడ్డీ ఇస్తున్నామని,అరుంధతి,వశిష్టసూక్ష్మ రుణాలు,అర్చక మిత్ర,పురోహిత మిత్ర,సమాచార మిత్ర,ఆచార్య మిత్ర, పథకాలతో పాటు,ఆస్తి తనఖా రుణాలు,వ్యాపార అభివృద్ధికి రుణాలుతో పాటు బంగారంపై కూడా రుణాలు తమ సంస్థ ద్వారా అందజేస్తున్నామన్నారు.

# గీతంలో యుబిఐ103వ వ్యవస్థాపక దినోత్సవం



సాగర్‌నగర్ : ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకు యూనియన్ బ్యాంక్ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం తేది: 11-11-2021న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్యఅతిధిగా పాల్గొని బ్యాంక్ అందిస్తున్న సేవలను కొనియాడారు. గీతం ప్రగతిలో యూనియన్ బ్యాంక్ వెన్నంటి ఉందని ఈ అను బంధం మరింత బలోపేతం కావాలన్నారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖల ద్వారా వేలాదిమంది విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి అందిస్తున్న సేవలకు ప్రశంసనీయమన్నారు. బ్యాంక్ రీజనల్ హెడ్ ఎస్.అరవింద్ కుమార్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విజయ వంతంగా అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్.గంగాధరరావు, యుబిఐ డిప్యూటి రీజనల్ హెడ్ డి. రమణమూర్తి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.జోగారావు, గీతం యూనియన్ బ్యాంక్ శాఖ మేనేజర్‌లు డి.సంగీత, జిమ్‌సర్ శాఖ జనరల్ మేనేజర్ కె.ఎన్.శ్రీనివాస రావు, గీతం ఫైనాన్స్ ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.



నైట్ క్యాప్ చైర్మన్ కే.కే రాజు ఆధ్వర్యంలో ఎంపీ విజయ సాయి రెడ్డి క్యాంప్ కార్యాలయం లో మాజీ శాసన సభ్యులు త్రైనాల విజయకుమార్ జన్మదినోత్సవం సందర్భంగా రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి చేతుల మీదగా కేక్ కటింగ్ కార్యక్రం జరిగింది. ఈ కార్యక్రమా లో పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్నాద్, నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్, రాష్ట్ర బ్రహ్మణ్ కార్పోరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, రాష్ట్ర గవర కార్పోరేషన్ చైర్మన్ బొద్దేటి ప్రసాద్,పార్టీ నాయుకులు హర్ష వర్ధన్ రెడ్డి,మిలీనియం శ్రీధర్ రెడ్డి, అల్లా శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వైఎస్ జగన్ కలిసిన ఇషాక్ బాషా



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నంద్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇషాక్ బాషా సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేల కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి తన పేరును ఖరారు చేసినందుకు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజతలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియలో

# పారదర్శకత పాటించాలి

### జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: జగనన్న సంపూర్ణ గృహ హక్కు లబ్ధిదారులుకు క్లియర్ టైటిల్‌తో రిజిస్ట్రేషన్ దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించి జాప్యం లేకుండా అప్రూవల్స్ ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 21న ప్రారంభించనున్న జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. నిర్దేశించుకున్న సమయంలో క్షేత్రస్థాయిలో ఎంక్వైరీలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకూ 52 లక్షలమంది ఈ పథకం కింద నమోదు, 45.63 లక్షల లబ్ధిదారుదాల డేటాను ఇప్పటికే సచివాలయాలకు ట్యాగ్ చేసిన అధికారులు

వీటిపై క్షేత్రస్థాయిలో ఎంక్వైరీలు పూర్తిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి వారికి అప్రూవల్స్ ఇస్తున్న అధికారులు మరో 10 రోజుల్లో పూర్తిస్థాయిలో అప్రూవల్స్ ఇస్తామన్న అధికారులు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం లబ్ధిదారులకు క్లియర్ టైటిల్‌తో రిజిస్ట్రేషన్ దీనికోసం తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్న సీఎం.

దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి జాప్యం లేకుండా అప్రూవల్స్ ఇవ్వాలన్న సీఎం, క్షేత్రస్థాయిలో ఎంక్వైరీలు కూడా.. నిర్దేశించుకున్న సమయంలోగా పూర్తిచేయాలన్న ఆస్తులపై పూర్తి హక్కులు దఖలు పడతాయని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్న పథకం అమలుపై దిగువస్థాయి అధికారులకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలన్న రిజిస్ట్రేషన్ల కోసం తగినన్ని స్టాంపు పేపర్లను తెప్పించుకున్నామన్న అధికారులు, 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామన్న అధికారులు గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ నవంబర్ 20 నుంచి ప్రారంభం. డిసెంబర్ 15 వరకూ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలి.. అధికారులకు సీఎం ఆదేశం

ఈ సమీక్షా సమావేశానికి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, గృహ నిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు సేవలు నిరుపమానం

### గీతం సంతాపసభలో వైస్ ఛాన్సలరర్



సాగర్‌నగర్ : విద్యావేత్తగా, ప్రపంచ దేశంలో భారతీయ తత్వశాస్త్రం, గాంధీ అహింసామార్గాలను తన ప్రసంగాలు, రచనలు ద్వారా ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు వ్యాప్తి చేశారని ఆయన సేవలు నిరుపమానమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ కొనియాడారు. ఇటీవల పరమపదించిన ప్రొఫెసర్ రామకృష్ణారావుకు నివాళులర్పిస్తూ గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సంతాబపభలో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ప్రసంగించారు. గీతం ప్రధమ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారవు చేసిన సేవలు విశ్వవిద్యాలయం ఖ్యాతిని పెంచాయన్నారు. విశాఖలోని కైలాస గిరిపై గాంధీసెంటర్ నెలకొల్పాలన్న ఆయన ఆలోచనతో ప్రొఫెసర్ రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వానికి గతంలో పలు నివేదికలు అందించారని గుర్తు చేసుకున్నారు. గాంధీ అహింసామార్గం, గ్రామాభ్యుదయం వంటివి ప్రపంచానికి అవసరమని ప్రొఫెసర్ రామకృష్ణారావు భావించేవారని, పరిశోధకులను గ్రంధ రచనలకు ప్రోత్సహించేవారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యావ్యాప్తికి, విశ్వద్యాలయం ప్రగతికి ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు పలు సూచనలు చేశారని తెలిపారు. గీతం పాలకమండలి సభ్యులు, వివిధ కళాశాలల డీన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావుతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు మృతికి సంతాపంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మౌనం పాటించారు. దేశ, విదేశాలలో విశ్వవిద్యాలయాలు, ప్రముఖులు పంపిన సంతాప సందేశాలను గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్. గుణశేఖరన్ చదివి వినిపించారు. కార్యక్రమంలో గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ప్రొఫెసర్ సి.వి.రావు, గాంధీ సెంటర్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని, డీన్‌లు ప్రొఫెసర్ ఎస్.గణపతి, ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ మోహన్, ప్రొఫెసర్ విజయశేఖర్, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, డాక్టర్ కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీఛార్జ్ జరగలేదు : ఎస్పీ ఫక్కీరప్ప



అనంతపురం: సాయిబాబా కాలేజీలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరగలేదని ఎస్పీ ఫక్కీరప్ప స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థుల ముసుగులో కొందరు రాళ్ల దాడి చేసినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

రాళ్ల దాడి వల్లే గాయపడ్డానని విద్యార్థిని జయలక్ష్మి నిజాయితీగా చెప్పారు. ఘటనపై లోతుగా విచారణ చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. అబద్ధాలు సృష్టించి ధర్నాలు చేయడం మానుకోవాలని ఎస్పీ ఫక్కీరప్ప హితవు పలికారు.

# తడి - పొడి చెత్త వేరు వేరుగా సేకరించండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ



విశాఖపట్నం :- తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను వేరువేరుగా తీసుకోవాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ పారిశుద్ధ కార్మికులకు సూచించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడవ జోన్ 21వ వార్డు పరిధిలోని చినవాల్తేరు, తమిళ స్ట్రీట్, మసీదు వీధి, కొయ్య వీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు విధిగా యాప్రాన్లు, గ్లౌజులు, మాస్కులు ధరించి పనిచేయాలని ఆదేశించారు. కాలువలలో చెత్తలు ఎక్కువగా ఉన్నాయని, ప్రతి చోటా చెత్త కుప్పలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, వాటనన్నింటినీ స్పెషల్ డ్రైవ్ పెట్టి శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేసినప్పుడే తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను వేరువేరుగా తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు తెలియజేయాలని ఆదేశించారు. తడి-పొడి చెత్త పై వార్డులలోని ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలు చెత్తను వేర్వేరుగా ఇచ్చే విధంగా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. అన్ని వార్డులలో ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ, రోడ్డు మార్జిన్లలో ప్లాస్టిక్ కవర్లు, "టీ" గ్లాసులు ఎక్కువగా కనిపిస్తున్నాయని, వాటిని ప్రత్యేకంగా రెండవ పూట పారిశుద్ధ కార్మికులు గ్లౌజులు వేసుకొని ఏరించేలా చేయించాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ప్రధాన వైద్యాధికా డాక్టర్. కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, కార్య నిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, ఎఎంఒహెచ్ డాక్టర్ రమణ మూర్తి, సహాయక ఇంజనీర్లు, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తా

### - పార్టీ ప్రధాన కార్యదర్శులు శివశంకర్, బొలిశెట్టిలతో సంకు భేటీ



విశాఖపట్నం : జన సేన పార్టీ ప్రజలకు చేరువయ్యేలా నిరంతరం కృషిచేస్తానని జనసేన నాయకుడు సంకు వెంకటేశ్వర రావు ప్రకటించారు. ఇటీవల పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన సంకు వెంకటేశ్వర రావు గురువారం పార్టీ అగ్ర నేతల ఆహ్వానం మేరకు పార్టీ కార్యాలయానికి విచ్చేసారు.కార్యాలయానికి విచ్చేసిన సంకుకు పార్టీ ప్రధాన కార్యదర్శులు , తమ్మి రెడ్డి శివశంకర్ .బొలిశెట్టి సత్యనారాయణలు పుష్పగుచ్ఛంతో సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ సంకు వంటి నిఖార్సయిన వ్యక్తి తమతో కలిసి పనిచెయ్యడం ఆనందంగా ఉందన్నారు.త్వరలోనే ఆయనకు కీలక బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు.సంకు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను, విధివిధానాలను తూచా తప్పకుండా పాటిస్తానన్నారు.నగరంలో పార్టీ అభివృద్ధికి,జనసేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేవిధంగా పాటుపడతానని తెలిపారు. జనసేన సీనియర్ నాయకుడు వన్నెంరెడ్డి సతీష్,50 వ వార్డు జనసేన అధ్యక్షుడు మురళి మరియు సంతోష్ రెడ్డి,ఎల్లాజీ రావు,మధు,శంకర్,డాక్టర్ రాము,పల్లా శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంకు కు స్వాగతం పలికారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com